నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా 'రిజ్'

రొమాంటిక్ అప్పీల్‌ను సూచించే 'రిజ్' అనే పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్-2023గా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ (ఓయూపీ) డిసెంబర్ 4న ఎంపిక చేసింది. 2023లో అత్యంత ప్రాచుర్యంలో నిలిచిన 8 పదాల్ని ఎంపిక చేసిన ఓయూపీ ఓటింగ్ నిర్వహించింది. నాలుగు రోజులు జరిగిన ఈ ఓటింగ్‌లో రిజ్ మొదటి స్థానంలో నిలిచింది. 2023కు సంబంధించి మానసిక స్థితి, నైతికత, ఆందోళనను ఈ పదం ఉత్తమంగా ప్రతిబింబించిందని ఓయూపీ వెల్లడించింది.

nipuna
Every Wednesday Free Supplement
07.
10 జనవరి 2024
పేజీలు 8

**సీయూఈటీ యూజీ/పీజీ ఎంట్రన్స్ పరీక్ష ప్రకటనలు విడుదలైన నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక వీసీ ప్రొ. భట్టు సత్యనారాయణ ఆ యూనివర్సిటీలోని కోర్సులు, ప్రత్యేకతలపై నిపుణ ప్రతినిధితో పంచుకున్న విశేషాలు ఆయన మాటల్లో...**




# పరిశోధనకు, ప్లేస్‌మెంట్స్‌కు చక్కటి అవకాశాలు



**భట్టు సత్యనారాయణ**
**వీసీ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక**

- సెంట్రల్ యూనివర్సిటీలు.. దేశవ్యాప్తంగా కేంద్రం ప్రారంభించిన ఈ సంస్థల్లో నాణ్యమైన విద్య, పరిశోధన, శిక్షణను అందిచడంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అగ్రభాగాన నిలుస్తున్నాయి. తెలుగువారికి ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఉర్దూ యూనివర్సిటీ, ఇఫ్లూతోపాటు ఏపీలో మూడు సెంట్రల్ యూనివర్సిటీలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణకు ఆనుకుని కర్ణాటకలో కలుబురిగి (గుల్బర్గా) ప్రాంతంలో 2009లో ఏర్పాటు చేసిన సెంట్రల్ యూనివర్సిటీ కూడా తెలుగు విద్యార్థులకు వరం అని చెప్పవచ్చు.
- మన రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, మెదక్ ప్రాంతాలతోపాటు హైదరాబాద్‌కు చెందిన వారు కేవలం రెండు, మూడు గంటల ప్రయాణంతో ఇక్కడికి చేరుకోవచ్చు.
- సీయూకే యూజీ, పీజీతోపాటు పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను అందిస్తుంది.
- పూర్తిస్థాయి ఫ్యాకల్టీతోపాటు చక్కటి వసతి సౌకర్యాలు, ల్యాబ్స్, లైబ్రరీ, పరిశోధనకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.
- 654 ఎకరాల విశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యం ఇంటిగ్రేటెడ్ టీచింగ్, లెర్నింగ్, రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్.
- సీయూకేలో ముఖ్యంగా ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, సైన్సెస్, ఇంజినీరింగ్ విభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టింది.
- యూనివర్సిటీలో అందిస్తున్న ఆయా కోర్సుల వివరాలు పరిశీలిస్తే...

**యూజీ:** బీఎస్సీ (ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (లైఫ్ సైన్సెస్ అండ్ జియాలజీ), బీఎస్సీ/బీఏ (సైకాలజీ అండ్ ఇంగ్లిష్), బీఎస్సీ/బీఏ (జాగ్రఫీ అండ్ హిస్టరీ), బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్), బీఎస్‌డబ్ల్యూ/బీఏ (ఎకనామిక్స్/సోషల్ వర్క్), బీబీఏ, బీఈడీ

- బీటెక్ (మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్), బీటెక్ (ఈసీఈ), బీటెక్ (ఈఈ)

**పీజీ కోర్సులు**

- ఎంఏ (కర్ణాటక, హిందీ, ఇంగ్లిష్, హిస్టరీ, లింగ్విస్టిక్స్, ఎకనామిక్స్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంకాం, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంపీఏ, ఎంటెక్, ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, ఎల్ఎల్ఎం, ఎంఈడీ తదితరాలు ఉన్నాయి

**పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్**

- సైక్రియాట్రిక్ సోషల్ వర్క్, ఇంగ్లిష్, హిందీ, లింగ్విస్టిక్స్, మేనేజ్‌మెంట్, ఈసీఈ, సీఎస్, కామర్స్, సైకాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితరాలు ఉన్నాయి.
- యూనివర్సిటీల్లో పైన పేర్కొన్న యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) జాతీయ స్థాయిలో నిర్వహించే సీయూఈటీ యూజీ/పీజీ -2024 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు

**సెంట్రల్ యూనివర్సిటీల్లో ఎందుకు?**

- విద్యార్థులు సాధారణ కాలేజీల్లో చదివే దానికంటే సెంట్రల్ యూనివర్సిటీల్లో యూజీ/పీజీ కోర్సులు చదివితే మంచి సబ్జెక్టుతోపాటు చక్కటి ప్లేస్‌మెంట్స్ వస్తాయి.
- కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో కాస్మోపాలిటన్ సిటీ వాతావరణం అంటే దేశంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడం ద్వారా చక్కటి పీర్ గ్రూప్, రకరకాల భాషలు నేర్చుకునే అవకాశం లభిస్తుంది.
- అంతేకాకుండా ఇక్కడ సాధారణ కాలేజీల్లో వలే కాకుండా నాణ్యమైన విద్య లభిస్తుంది.
- పరిశోధనలు చేయాలనుకునే వారికి ప్రపంచస్థాయి ల్యాబ్ సౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి
- విభిన్నమైన కోర్సులను సీయూకే అందిస్తుంది
- ప్లేస్‌మెంట్స్ అసిస్టెన్సీ కూడా యూనివర్సిటీ కల్పిస్తుంది
- తెలుగు విద్యార్థులకు రాష్ట్రం వెలుపల అతి దగ్గరలో సీయూకే ఉండటం ఒక చక్కటి వరంగా భావించవచ్చు.
- మన రాష్ట్రంలో ఉన్న వాతావరణమే ఇక్కడ ఉంటుంది. దూరం కూడా తక్కువే కాబట్టి ఈ యూనివర్సిటీలో విద్యను అభ్యసించడం వల్ల కేంద్రీయ విశ్వవిద్యాలయం ట్యాగ్‌తోపాటు చక్కటి జ్ఞాన సముపార్జన చేయవచ్చు.

## ఐఐఎంవీలో...

**విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంవీ)లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్
- **సీట్ల సంఖ్య:** 340
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు (ఫుల్‌టైం)
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు వ్యాలిడ్ క్యాట్ స్కోర్ ఉండాలి.
- **ఎంపిక:** అకడమిక్ మార్కులు, అనుభవం, క్యాట్ స్కోర్, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** https://www.iimv.ac.in

6వ పేజీ తరువాయి

**38. మైనర్ బాలికల మానవ హక్కుల ఉల్లంఘనకు కారణమవుతున్న బాల్య వివాహాలను నిషేధిస్తూ 2006లో రూపొందించిన బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి విధించే జరిమానా?**
1) రూ. లక్ష 2) రూ.2 లక్షలు
3) రూ.3 లక్షలు 4) రూ.4 లక్షలు

**39. భారతదేశంలో బాల్యవివాహాల నిషేధానికి సంబంధించి ఏర్పాటు చేసిన మొట్టమొదటి కమిటీ?**
1) ముఖర్జీ కమిటీ
2) శారద కమిటీ
3) శాంతిప్రభ కమిటీ
4) మహాజన్ ప్రజ్ఞ కమిటీ

**40. జతపర్చండి (2011 జనాభా లెక్కల ప్రకారం బాలకార్మికులు)**
ఎ. బాలకార్మికులు ఎక్కువగా ఉన్న రెండో రాష్ట్రం 1. లక్షద్వీప్
బి. బాలకార్మికులు అతి తక్కువగా ఉన్న రాష్ట్రం 2. మహారాష్ట్ర
సి. బాలకార్మికులు ఎక్కువగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం 3. ఉత్తరప్రదేశ్
డి. బాలకార్మికులు తక్కువగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం 4. సిక్కిం
5. ఢిల్లీ
6. చండీగఢ్
1) ఎ-4, బి-2, సి-6, డి-5
2) ఎ-2, బి-3, సి-1, డి-6
3) ఎ-2, బి-4, సి-5, డి-1
4) ఎ-3, బి-2, సి-6, డి-1

**41. నగరాల పరంగా బాలకార్మికులు ఎక్కువగా ఉన్న నగరం?**
1) హైదరాబాద్ 2) కోల్‌కతా
3) ముంబయి 4) ఢిల్లీ

**42. జతపర్చండి.**
ఎ. అంతర్జాతీయ బాలల దినోత్సవం 1. నవంబర్ 14
బి. జాతీయ బాలల దినోత్సవం 2. నవంబర్ 20
సి. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం 3. జూన్ 12
డి. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం 4. జూన్ 1
1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**43. జాతీయ బాలకార్మిక ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు?**
1) 1986 2) 1987
3) 1988 4) 1989

**44. జతపర్చండి.**
ఎ. అంతర్జాతీయ బాలల నిధి 1. 1924
బి. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ బాలల హక్కుల తీర్మానం 2. 1946
సి. నానాజాతి సమితి బాలల హక్కులపై తొలి ప్రకటన 3. 1959
డి. అంతర్జాతీయ బాలల సంవత్సరం 4. 1979
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**45. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 18 సంవత్సరాల్లోపు వయస్సుగల బాలల జనాభా?**
1) 444 మిలియన్లు
2) 555 మిలియన్లు
3) 666 మిలియన్లు
4) 777 మిలియన్లు

**46. జతపర్చండి.**
ఎ. జాతీయ బాలల విధానం 1. 1986
బి. నూతన జాతీయ బాలల కార్యాచరణ 2. 2005
సి. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ 3. 2013
డి. చైల్డ్ అడోల్సెంట్ యాక్ట్ 4. 2016
1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-2, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**47. ఇంటర్నేషనల్ లేబర్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ప్రకారం బాలకార్మికులను ఎక్కువగా కలిగి ఉన్న రంగాలు వరుసగా..**
1) వస్తు ఉత్పత్తి రంగం, గనులు క్వారీయింగ్, హోల్‌సేల్, రిటైల్ రంగం
2) పారిశ్రామిక రంగం, గృహఅవసరాలు, వ్యవసాయ రంగం
3) వస్తు ఉత్పత్తి రంగం, వ్యవసాయం, అనుబంధ రంగాలు, హోల్‌సేల్, రిటైల్ రంగం
4) వ్యవసాయం, అనుబంధ రంగాలు, చిన్నతరహా పరిశ్రమలు, వస్తుత్పత్తి రంగం

**48. మానవ క్రయ విక్రయాల పరిధిలో దేవదాసీలను చేరుస్తూ ఏ కేసు విషయంలో సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది?**
1) దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1983)
2) విశాల్‌జీత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1990)
3) మన్మోహన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992)
4) కల్నల్ మైఖేల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1996)

**49. స్టేట్‌మెంట్స్**
ఎ. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా, బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కైలాస్ సత్యార్థి 1980లో బచ్‌పన్ బచావో ఆందోళన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు
బి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా హైదరాబాద్ కేంద్రంగా శాంతాసిన్హా 1981లో ఎంవీ ఫౌండేషన్‌ను స్థాపించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

**50. స్టేట్‌మెంట్స్**
ఎ. సీఆర్‌వై (చైల్డ్ రైట్స్ అండ్ యూ) సంస్థను 1979లో రిప్పన్‌కపూర్ ముంబై కేంద్రంగా స్థాపించాడు
బి. సీఆర్‌వై సంస్థ 5 నుంచి 9 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలకార్మికుల గణాంకాలను సేకరిస్తూ బాలకార్మిక వ్యవస్థ నుంచి వారికి విముక్తి కల్పించి, బాలలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందిస్తారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**సమాధానాలు**

38-1, 39-2, 40-3, 41-3, 42-4, 43-3, 44-4, 45-1, 46-3, 47-3, 48-2, 49-4, 50-3.